సి.బి.ఎస్.ఈ. పదవ తరగతి తెలుగు (007) 2024-25 వార్షికపరీక్ష

సమాధానపత్ర మూల్యాంకనానికి సూచనలు (సెట్ -4) Q.P. code -11. మార్కులు : 80

MARKING SCHEME ;TELUGU-(007);Q.P.CODE-11;Max.Marks: 80

Some important instructions. for the examiner: -

*Marks should be reduced by 1/8 th for each spelling error. This reduction should not exceed half of the marks allotted to that question.

*If the same error is repeated several times, it should be considered as one error. Even if the same answer is written twice, all the answers written in more than the number of questions asked should be evaluated and only the one with higher marks should be considered.

*Evaluators to mark (√)wherever answer is corrat.For wrong answer CROSS' X' be marked.

*If a question has parts,please award marks on the right hand side for each part.

* No marks to be deducted for cumulative effect of an error . It shuld be penalized only once .

*While evaluating the answer books if the answer is found to be totally inorrect, it should be marked as cross (X) and awarded zero (O) Marks.

*In this case, the answer that was not evaluated and not taken into consideration should be indicated as 'high'.

*The half mark that comes after adding the total marks should be recognized as the next whole number.

*Evaluation should be conducted in a way that encourages students. However, it should be understood that it is also the duty of the evaluators to maintain the educational standards.

పరీక్షకునికి కొన్నిముఖ్య సూచనలు :-

- అక్షరదోషాల్లో ఒక్కొక్క దానికి 1/8వ వంతున మార్కులు తగ్గించాలి. ఈ తగ్గింపు ఆ ప్రశ్నకు కేటాయించిన మార్కుల్లో సగానికి మించకూడదు.

* ఒకేదోషం పలుమార్లు ఆవృత్తి అయితే దాన్ని **ఒకదోషంగానే** గుర్తించాలి. ఒకే సమాధానం రెండుసార్లు రాసినా,అడిగిన ప్రశ్నలకంటే ఎక్కువ సమాధానాలు వ్రాసిన అన్నింటిని మూల్యాంకనం చేసి ఎక్కువ మార్కులు వచ్చిన వాటినే పరిగణించాలి.

- ఈ సందర్భంలో మూల్యాంకనంచేసి పరిగణలోనికి **తీసుకోని** సమాధానం దగ్గర '**అధికం**'అనిసూచించాలి.
- పరీక్షకుడు సరైన సమాధానానికి (√) మార్క్, తప్పు సమాధానానికి (x) మార్క్ ఇవ్వాలి.
- సరైన సమాదానిల్కి కేటాయించిన మార్కులను ఎడమ వైపు మార్జిన్ లో వేయాలి .

- మొత్తం జవాబు తప్పుగా వ్రాస్తే (x) మార్క్ పెట్టి సున్నా (o) మార్కులు కేతాయినచాలి .
- మొత్తంమార్కుల్ని కూడిన తర్వాత వచ్చే సగంమార్కును తర్వాతి పూర్ణాంకంగా గుర్తించాలి.
- మూల్యాంకనం,విద్యార్థుల్ని ప్రోత్సహించే విధంగా సాగాలి. అయితే విద్యాప్రమాణాల్ని కాపాడడం కూడా మూల్యాంక కర్తల విధి అని గ్రహించాలి.

విభాగం- ఏ

1. అపరిచితగద్యం: **5x2=10**

(A)

(i) (B) పాశ్చాత్యులు

(ii) (B) గాథాసప్తశతి

(iii) (C) జె. టి . యస్. హాల్డేన్

(iv) (B) ద్రావిడభాష

(v) (A) తెలుగు

(లేదా)

(B)

(i) (C) మొల్ల (లేక) (D)తిమ్మక్క

(విద్యార్థులు ఈ ప్రశ్నలో మొల్లగాని, తిమ్మక్క గాని వ్రాసినట్లయితే మార్కుఇవ్వవచ్చు)

(ii) (B) తాళ్ళపాకతిమ్మక్క

(iii) (B) ప్రఖ్యాతిగాంచిన

(iv) (B) నీలభట్టారక

(v) (D) తాళ్ళపాకఅన్నమాచార్యులు

విభాగము - బి

2. **విషయాన్ని వివరిస్తూ ,మిత్రుడికి /మిత్రురాలికి లేఖారచన:**
1x5=5

స్థలం,తేదీ ½మార్కు

సంబోధన ½మార్కు

చిరునామా ½మార్కు

లేఖకునిపేరు,ఊరు ½మార్కు

విషయానుగుణంగా,అక్షరదోషం,లేకుండాపేరాలుగావిభజించిరాస్తే 3 మార్కులు.

3. వ్యాసరచన : **1x8=8**

ఉపోద్ఘాతం 1మార్కు.

విషయవిశ్లేషణ, ఉపశీర్షికలతోరాస్తే 4 మార్కులు
సందర్భానుసారంగా,పద్యాలు,శ్లోకాలు,జాతీయాలు,సామెతలు, సూక్తులు ఉపయోగించి రాస్తే 2మార్కులు

ముగింపునకు 1మార్కు.

విభాగము – సి

4. సంధులు :
4x1=4

(I) (A) టుగాగమసంధి

(ii) (B) నీవుడక్కరివి

(iii) (B) టుగాగమసంధి

(iv) (C) రెండుసార్లుపలుకుబడేది

(v) (B) ఒకవర్ణమును తొలగించి మరొక వర్ణము శత్రువువలె వచ్చిచేరుట

5. ఛందస్సు
4x1=4

(i) (A) ఉత్పలమాల

(ii) (B) 3

(iii) (D) 'ర'గణం

(iv) (C) 7

(v) (A) భ, ర

6. సమాసాలు: **2x1=2**

(i) (A) ద్వంద్వసమాసం

(ii) ఈ ప్రశ్న అసంగతంగా వున్నది కాబట్టి విద్యార్థి ఏ సమాధానము (ఆప్షన్A,B,C,D) ఎంచుకున్న మార్కు ఇవ్వవచ్చు.

(iii) (A) జయశ్రీ

7. అలంకారాలు: **2x1=2**

(i) (D) అర్థాంతరన్యాస అలంకారం

(ii) (D) ఆ నగరంలోని మేడలు ఆకాశాన్ని తాకుతున్నాయి.

(iii) (B) క్రమాలంకారం

8. జాతీయాలు **4x1=4**

(i) (B) విరమించడం

(ii) (B) నిరుత్సాహపడడం

(iii) (C) అతికోపం ప్రదర్శించడం

(iv) (B) జ్ఞానోదయం కావడం

(v) (D) పస్తులు ఉండడం

9. సామెతలు **2x1=2**

(i) (B) ఆవలిస్తే పేగులు లెక్క పెట్టడం

(ii) (D) అత్తమీదకోపం దుత్తమీద చూపినట్లు

(iii) (A) మూలిగేనక్క పై తాటిపండు పడ్డట్టు

10. పర్యాయపదాలు **2x1=2**

(i) (A) ఉత్తరువు, నిర్దేశము

(ii) (B) నేత్రము, నయనం

(iii) (A) భాగీరథి, జాహ్నవి

విభాగం - డి

11. లఘుప్రశ్న: **1x2=2**

(i) గ్రామాల్లో పని స్థిరంగా ఉండకపోవడంతో, లేఖవ్రాయడం తనకు ఆలస్యం అయిందని రచయిత వ్రాశాడు. మనం నేర్చుకునే విద్యకు, తరువాత జీవితంలో చేయబోయే పనికి తేడా ఉంటుందని వ్రాశాడు. 1మార్కు

కోటయ్య అనే రైతు చేనులో వేసిన వరికుప్ప నీటిలో తడిసిపోతే, నీటిని చేనునుండి బయటకు పంపిన విషయాన్నిరాశాడు.తనవద్ద డబ్బులేక పోవడంవల్ల తాను చదువు మానేశానని, పల్లెటూరు వచ్చి తప్పక చూసివెళ్లమని రచయిత వ్రాసాడు.

1 మార్కు

(ii) కొత్తశతాబ్దంలోకి ప్రవేశించే సందర్భంలో జరిగిన కాలాన్ని అనుభవాలను స్మరించుకోవడం. ఈ పుస్తక సంపాదకులు కూడా 20వ శతాబ్దంలో జరిగిన సామాజిక

మార్పులలో స్త్రీల భాగస్వామ్యాన్ని గురించి ఆలోచించటం.
1 మార్కు

ఎన్నో విషయాలు అప్పుడు వారి ముందుకు వచ్చాయి. 20వ శతాబ్దంలో భిన్నరంగాల్లో కీలక స్థానాల్లో పనిచేసిన స్త్రీల వివరాలతో, 'మహిళావరణం' పుస్తకాన్ని సంపాదకులు తీసుకువచ్చారు. 1 మార్కు

12. వ్యాసరూప ప్రశ్నలు **1 x 4 =4**

(i) మంథరుడు ధనము,యౌవనము,నిత్యములుకావని జీవితం బుడగవంటిదని సత్యముచెప్పాడు.
1మార్కు

ధనము ఏదోరకంగా పోవచ్చు. వయస్సు తరిగిపోయి మరణం వస్తుంది. ప్రాణం నీటిమీద బుడగ వంటిది. ఇవన్నీ కూడా అక్షరసత్యాలు.
1 మార్కు

అందువల్ల బుద్ధిమంతుడు ధనము, యవ్వనము, ప్రాణము ఉన్నప్పుడే ధర్మములు సమాచరించాలి అని పలకటం ఉత్తమం.మంథరుడు చెప్పిన మాటలలో ఎంతో నీతి ఉంది మనిషికి సంపాదన ఎంత ముఖ్యమో పరోపకారం కూడా అంతే ముఖ్యం. పిసినారితనం పనికిరాదు దాని వలన ఇతరులకు ప్రయోజనం కూడా ఉండదు. 1
మార్కు.

నాడు నేడు ఏనాడైనా ఆచరింప దగిన విషయాలే అందుకే నేను మందరుని మాటలు సమర్థిస్తున్నాను. 1 మార్కు.

(ii) ఒకసారి వృద్ధుడు రైలులో ప్రయాణం చేస్తున్నాడు. దానిలో ఒక పిల్లవాడు రైలు పెళ్ళెలో తుడుస్తూ ఆడుకుంటున్నాడు. వృద్ధుడికి ఆ పిల్లవాడి మనస్తత్వాన్ని పరీక్షించాలని బుద్ధి ఉంటుంది. 1 మార్కు

ఐదురూపాయల నోటు కింద జారవిడిచాడు. ఆ పిల్లవాడు నోటును తీసి వృద్ధుడికి అప్పగించాడు. విద్యానగరంలో అడుగుపెట్టిన రోజే తన పుట్టినరోజుగా యువకుడు భావించేవాడు. 1 మార్కు

యువకుడు ఎక్కడ ఉన్నా వృద్ధుడు ఎక్కడ ఉన్నా యువకుడు తన పుట్టిన రోజును తప్పకుండా వచ్చి ఆ వృద్ధుడి కాళ్లు పట్టుకొని ఆనంద భాష్పాలతో ముంచెత్తేవాడు.
1 మార్కు

ఆ వృద్ధుడాయువకుడని ఆశీర్వదించి తన ఆనంద భాష్పాలతో యువకుడి తలను తడిపేవాడు. వారి మధ్యన ఉన్న అనుబంధం అనిర్వచనీయం.
1మార్కు

13.**గద్యభాగ సందర్భములు**

2 x 3 = 6

రచయితపరిచయం - 1 మార్కు

సందర్భం - 1 మార్కు

వివరణ - 1 మార్కు

(i) పరిచయం: ఈ వాక్యం బోయి భీమన్న రచించిన'జానపదుని జాబు'పాఠంలోనిది.

సందర్భం: పగలంతా పని చేసి అలసిపోయి రాత్రిపూట పడుకోబోతున్న రచయిత చెల్లెలు పలికిన సందర్భం లోనిది.

వివరణ: పగలంతా పనిచేసి అలసిన రచయితను తల్లి పడుకోమంటుంది. పడుకోబోతున్న అన్నతో చెల్లెలు తనకు లెక్క చెప్పి పడుకోమని అంటుందని పై వాక్యానికి వివరణ.

(ii) పరిచయం: ఈ వాక్యం పరవస్తు చిన్నయసూరి రచించిన నీతిచంద్రిక లోని మిత్రలాభం నుండి గ్రహించబడిన 'ధన్యుడు' పాఠం లోనిది.

సందర్భం: చూడాకర్ణుడు వీణాకర్ణుడితో చెప్పిన మాటలను విన్న హిరణ్యకుడనే ఎలుక పలికిన సందర్భం లోనిది.

వివరణ: అసత్య విషయాలు మాట్లాడటం కంటే మౌనంగా ఉండటం మంచిదని వివరణ.

(iii) పరిచయం : ఈ వాక్యం ఓల్గా, వసంత కన్నబిరాన్, కల్పన కన్నబిరాన్ సంపాదకత్వంలో వెలువడిన మహిళావరణం అనే గ్రంథం నుండి గ్రహింపబడిన 'మాప్రయత్నం'అనేపాఠంలోనిది.

సందర్భం: మహిళావరణం పుస్తకం రూపొందించే క్రమంలో రచయిత్రులు చాలామంది స్త్రీలను కలిశారు. వీళ్ళందరి అనుభవాలతో చరిత్ర కొత్తగా పరిచయం అయినట్లు అనిపించిందని రచయిత్రలు తెలిపిన సందర్భం లోనిది.

వివరణ: చరిత్ర నిర్మాణంలో స్త్రీలకు జరిగిన అన్యాయాలను ప్రతీకారాలను ప్రశ్నించారని పైవాక్యం అర్థం.

(iv) పరిచయం: ఈ వాక్యం పులికంటికృష్ణారెడ్డి రచించిన కథావాహిని నుండి స్వీకరించిన 'గోరంతదీపాలు' అనే పాఠం లోనిది.

సందర్భం: విద్యానగరాన్ని నడుపుతున్న వృద్ధుడు రైలుపెట్టెలో కనిపించిన ఒఅనాధ పిల్లవాడిని ఆదరించి ప్రయోజకుడ్ని చేశాడు. ఆ కుర్రవాడు కృతజ్ఞతాభావంతో వృద్ధుణ్ణి ఎప్పుడు మరిచిపోను అని పలికిన సందర్భం లోనిది.

వివరణ: ఒక అనాధ అయిన తనను చేరదీసి మంచి బతుకుచూపిన వృద్ధుడికి కృతజ్ఞత చెప్పుకోవడానికి గుర్తుగా కాళ్లకు నమస్కరించే అవకాశాన్ని మహా అదృష్టంగా భావిస్తానని కుర్రవాడు పలికాడని వివరణ.

14. ప్రతిపదార్థం **1 x 7 = 7**

ప్రతిపదానికిఅర్థంరాస్తే - 4 మార్కులు

అన్వయక్రమం - 1 మార్కు

సంధివిచ్ఛేదనకు - 1 మార్కు

దోషరహితంగారాస్తే - 1 మార్కు

(i) అనలజ్యోతుల ..... దుశ్చారిత్రములాగునే?

ఓజననీ = ఓజననీ!

అనలజ్యోతుల = అగ్నిజ్వాలలవంటి

ఈపతివ్రతలను = ఈపుణ్య స్త్రీలను

పాపాచారులు + ఐ = పాపపు పనులు చేసేవారై

డాయు = సమీపించే

భూజనులు + ఎల్లన్ = భూమిపై నున్న ప్రజలు అందరనూ

నిజసంపదల్ = తమసంపదలను

తొఱగి = వీడి

అస్తవ్యస్తు లు + ఐ = సర్వనాశనమైన వారై

పోరె? = పోకుండాఉంటారా?

విత్తనము + ఏ = వారి వంశవృక్షం యొక్క విత్తనం

నిల్చును+ ఏ = నిలుస్తుందా(అనగావారివంశంసమూలంగా నాశనంఅయిపోదా)

మున్ను = పూర్వం

పులస్త్యబ్రహ్మ సంతానమున్ = పులస్త్యబ్రహ్మ సంతానమైన రావణుని గూర్చి

ఎఱుంగము+ ఎ = మనకుతెలియదా?

హైందవభూమిని = భారత భూమియందు

ఈపగిదిన్ = ఇటువంటి

దుశ్చారిత్రముల్ = చెడు పనులు

సాగున్ + ఏ = సాగుతాయా? (సాగవుకదా.)

(ii). నీరము తప్తలోహమున.... నుత్తము గొల్చువారికిన్

నీరము = నీరు

తప్త = కాల్చబడిన

లోహమునన్ = ఇనుమునందు

నిల్చి = నిలబడి

అనామకము + ఐ = పేరులేనిదై

నశించున్ = నశిస్తుంది

ఆనీరము +ఎ = ఆనీరే

నలినీదళ = తామరాకునందు

సంస్థితము+ ఐ = ఉన్నదై

ముత్యమట్లు = ముత్యమువలె

తనర్చున్ = అలరిస్తుంది

ఆనీరము+ఎ = ఆనీరే

శుక్తిలోన్ + పడి = ముత్యపు చిప్పలోపడి

సమంచిత ప్రభన్= మిక్కిలి ఒప్పిదమైన

మణిత్వమున్ = ముత్యం యొక్క రూపమును

కాంచున్ = పొందుతుంది

అధమున్ = (నీచుని) అధముని

మధ్యమున్ = మధ్యముని

ఉత్తము = ఉత్తముడిని

కొలుచువారికిన్ = సేవించువారికి

పౌరుష = పురుషునకు సంబంధించిన

వృత్తులు = నడవడులు (బ్రతుకు తెరువులు)

ఇట్లు = ఈ విధంగానే ఉంటాయి.

15.పద్యభాగ ప్రశ్నలు **1 x 4 =4**

విషయానుగుణంగా వ్రాసిన 3 మార్కులు.

వాక్యనిర్మాణం దోషరహితంగా ఉంటే 1 మార్కు.

ఇచ్చిన ప్రశ్నలలో ఒకదానికి సరైన సమాధానమును అక్షరదోషం లేకుండా పేరాలుగా విభజించి అన్వయం చెడిపోకుండా వ్రాస్తే పూర్తి మార్కులు ఇవ్వాలి.

(i) వ్యాసుడు సకల విద్యలకు గురువు. ఒకరోజు మధ్యాహ్న వేళలో ఆయన శిష్యులతో కలిసి కాశీనగరంలో బ్రాహ్మణ వాడలలో భిక్షాటనం కోసం వెళ్ళాడు.

1మార్కు

ఏవేవో కారణాలు చెప్పి ఎవరూ ఆ నాడు ఆయనకి భిక్ష పెట్టలేదు. ఆ రోజుకు ఉపవాసం ఉందామని మరుసటి రోజు బిక్ష తప్పక దొరుకుతుందని వ్యాసుడు నిశ్చయించాడు. 1 మార్కు

ధనము,విద్య,మోక్షము మూడుతరములు వరకు ఉండకూడదని శపింపబోయాడు. ఇంతలో పార్వతీదేవి ఒక సామాన్య స్త్రీ (పెద్ద ముత్తైదువు గా) వలె వ్యాసుడుని భోజనానికి ఆహ్వానించింది. 1 మార్కు

పార్వతీ దేవి వారికి ఎదురేగి స్వాగతం చెప్పి భోజన శాలలో వారందరికీ భోజనం పెట్టింది. 1 మార్కు

(ii). మనిషి ఉత్తములతో స్నేహం చేయాలని అలాచేస్తే ముత్యపు చిప్పలోని ముత్యం వలె అతడు శోభిస్తాడు. అమృతధారల వంటి తియ్యటి మాటలతో మూర్ఖుడికి బోధించడం మానుకోవాలి. 1 మార్కు

తనకున్న దానితోనే అనాధలను నిరుపేదలను ప్రేమతో లాలిస్తూ వారికి అన్నం పెట్టాలి. 1 మార్కు

తన దేశాన్ని తన మతాన్ని భాషను ఆచారాలని అభిమానించే బుద్ధికలిగి ఉండాలి. 1 మార్కు

ఇతరులు తనకు కీడు చేసిన తాను వారికి అపకారం చేయకుండా ఉపకారమే చేయాలి. ధర్మ వర్తనలను ఎప్పుడు తాను నిందించ కూడదు. 1 మార్కు

16. పద్యభాగ సందర్భములు **2 x 3 = 6**

కవిపరిచయం - 1 మార్కు

సందర్భం - 1 మార్కు

భావం - 1 మార్కు

(i)పరిచయం: ఈ వాక్యం డాక్టర్ గడియారం వేంకటశేషశాస్త్రి రచించిన శ్రీ శివభారతం తృతీయాశ్వాసం నుండి గ్రహింపబడిన 'మాతృభావన' అనే పాఠం లోనిది.

సందర్భం: సొన్ దేవుడు శివాజీ ఆజ్ఞపై కళ్యాణి దుర్గాన్ని జయించి సర్దారునితో పాటు అంత:పుర కాంతను బంధించి శివాజీ వద్దకు తీసుకు వస్తాడు.అప్పుడు శివాజీ తన సైన్యాధిపతితో పలికిన సందర్భంలోనిది.

భావం: ఏ హైందవుడైన ఈ విధంగా మర్యాదతప్పి ప్రవర్తిస్తాడా అనేది పై వాక్యానికి భావం.

(ii).పరిచయం: ఈ వాక్యం అయ్యలరాజు రామభద్రుడు రచించిన రామాభ్యుదయం ఆరవ ఆశ్వాసం నుండి గ్రహించిన'సముద్ర లంఘనం'అనే పాఠం లోనిది.

సందర్భం: హనుమంతుడు సీతను వెతకడానికి దక్షిణదిక్కుగా మహేంద్రగిరి నుండి సముద్రాన్ని లంఘించిన సందర్భంలోనిది.

భావం: హనుమంతుడి బలానికి కొండ శిఖలు కదిలిపోయి పైనుండి సముద్రములో పడగా ప్రవాహ తరంగాలు ఆకాశాన్ని తాకాయా అన్నట్లుగా ఉన్నదని వాక్య భావం .

(iii). పరిచయం: ఈ వాక్యం విద్వాన్ విశ్వం రచించిన 'మాణిక్యవీణ'అనే పాఠం లోనిది.

సందర్భం: మనిషి ప్రకృతిని తన కనుసన్నల్లో ఉంచే ప్రయత్నం చేశాడు. మనిషి ప్రకృతిలోని అందాలకు లీనమై పోయాడని కవి వివరించిన సందర్భం లోనిది.

వివరణ: మనిషి కళ్ళుతెరవగానే తనచుట్టూ ఉన్న ప్రకృతి అందాన్ని చూసి పరవశించాడని పై వాక్యానికి వివరణ.

(iv) పరిచయం: ఈ వాక్యం శ్రీనాథుడు రచించిన కాశీఖండం ఏడవ ఆశ్వాసం నుండి గ్రహించబడిన 'భిక్ష' అనే పాఠంలోనిది.

సందర్భం: ముత్తైదువ వ్యాసుడిని తన శిష్యులతో కలిసి భోజనానికి ఆహ్వానించగా, వ్యాసుడు అట్లే భోజనశాలలో బంతి సాగించాడని కవి వివరించిన సందర్భం లోనిది.

భావం: వ్యాసుడు తన శిష్యులతో కలసి భోజనశాలలో బంతి సాగించాడని భావం.

17.రామాయణప్రశ్నలు: **2 x 4 =8**

ఈ వ్యాసరూప ప్రశ్నలకు సమాధానము అక్షరదోషములు లేనిచో పూర్తి మార్కులను ఇవ్వడం సముచితం. విషయానుగుణంగా జవాబు రెండు మూడు పేరాలుగా విభజించి వ్రాస్తే 3మార్కులు. భాష వాక్యనిర్మాణం దోషరహితంగా వ్రాస్తే 1 మార్కు.

(i) *నారద మహర్షి ఒకసారి వాల్మీకి మహర్షి ఆశ్రమానికి వచ్చాడు. అన్ని మంచిగుణాలు కలవాడు మాటతప్పని వాడు సద్గుణుడు ఎవరైనా ఈ భూమిమీద ఉన్నాడా అని అడగగా, నారద మహర్షి సకలగుణాలను కలిగిన వ్యక్తి ఉన్నాడని సూచనగా తెల్పడం.
1 మార్కు

*వాల్మీకి భరద్వాజ శిష్యులతో తమసా అనే నది తీరానికి వెళ్లడం క్రౌంచపక్షి యొక్క మరణముతో శోకము శ్లోకముగామారి, అనుష్టప్ఛందస్సులో వెలువడటం.
1 మార్కు

* సృష్టికర్త అయిన బ్రహ్మ వాల్మీకి ఆశ్రమానికి వచ్చి రామాయణ గాథను వ్రాయమని భూమండలంలో నదులూ ,పర్వతాలూ ఉన్నంత కాలం రామాయణగాథను జనులు కీర్తిస్తూనే ఉంటారనిచెప్తాడు. 1మార్కు

*నారద మహర్షి సూక్ష్మాను సారముగా, బ్రహ్మ ఆదేశానుసారముగా వాల్మీకి రామాయణ రచనకు శ్రీకారం చుట్టడం జరిగినది. 1
మార్కు

(ii) *శ్రీరాముడు అంటే ప్రజలకు ఇష్టం ప్రజల కోరికమేరకు దశరథుడు రాముడికి యువరాజు పట్టాభిషేకం చేద్దామనుకున్నాడు.
1మార్కు

*శ్రీరాముడి పట్టాభిషేక వార్త అరణపుదాసి మంథర ద్వారా కైక విని సంతోష పడటం.
1మార్కు

*కైకకు మంథర దుర్బోధ చేయగా కైక మనసుమారి భరతుడికి పట్టాభిషేకం గావించమని

దశరథుడిని అడగడం. 1 మార్కు

దశరథుడు రాముని కొరకు కైకను ప్రాధేయపడటం కైక మనసుమారక పోవడం. తండ్రి మాటకు విలువనిచ్చి సీతారామలక్ష్మణులు అడవులకు బయలుదేరడం జరిగినది. 1 మార్కు

(iii) *వాలి సుగ్రీవులు అన్నదమ్ములు వాలి మహాబలశాలి వాలి తండ్రి తర్వాత కిష్కింధకు రాజు అయ్యాడు.
1మార్కు

*మాయావి అనే రాక్షసుడు వాలిని యుద్ధానికి పిలిచాడు. వారి యుద్ధంవలన గుహద్వారం నుండి రక్తం బయటకు వచ్చింది. మంత్రులు వాలి చనిపోయాడనుకుని సుగ్రీవుడిని కిష్కింధకు రాజుని చేశారు.
1 మార్కు

*సుగ్రీవుని రాజ్యభ్రష్టుడిని చేసి సుగ్రీవుని భార్య రుమను అపహరించాడు.
1మార్కు

*సుగ్రీవుడు ఋష్యమూక పర్వతంపై ఉన్నాడు.కాని మతంగముని శాపం కారణంగా వాలి ఋష్యమూక పర్వతం మీదకి వెళ్లలేక పోతాడు. ఆ విధంగా వాలి సుగ్రీవుల విరోధం బలపడింది. 1 మార్కు

(iv.) శ్రీరాముడు సముద్రాన్ని దాటే ఉపాయం ఏమిటని సుగ్రీవుడిని ప్రశ్నించాడు . 1 మార్కు

*సముద్రుడిని ప్రార్థించడం వల్ల ఇది సాధ్యపడుతుందని విభీషణుడు చెప్పగా శ్రీరాముడు సముద్రతీరంలో దర్భాసనం మీద కూర్చొని సముద్రుడిని ఉపాసించాడు.
1 మార్కు

*శ్రీరాముడికి కోపం వచ్చి బ్రహ్మాస్త్రం ప్రయోగించబోగా సముద్రుడు భయపడి లంకుకు వెళ్లడానికి దారి ఇస్తానన్నాడు.
1 మార్కు

*విశ్వకర్మ కుమారుడైన నలుని సహాయముతో సేతువును నిర్మించడం మంచిదని,అతడే యోగ్యుడని సముద్రుడు తెలిపాడు. నలుని సూచనమేరకు సేతువు నిర్మాణం జరిగింది. 1మార్కు

********** **శుభం భూయాత్** **********